## క్లుప్తంగా

### వైఎస్సార్ సీపీ నాయకుడికి నివాళి



మేకలవారిపల్లిలో నారాయణరెడ్డికి నివాళులర్పిస్తున్న కృష్ణచైతన్య

తర్లుపాడు: మండలంలోని మేకలవారిపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు మేకల నారాయణరెడ్డి(65) రోడ్డు ప్రమాదంలో సోమవారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైయస్సార్ సీపీ సమన్వయకర్త, ఎమ్మెల్యే అన్నా రాంబాబు కుమారుడు అన్నా కృష్ణచైతన్య, ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డితో కలిసి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నారాయణరెడ్డి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ దాస్, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు మందా కొండారెడ్డి, శివారెడ్డి, కేశవరెడ్డి, శివన్నారాయణరెడ్డి, బట్టగిరి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నేడు పొదిలిలో వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

పొదిలి రూరల్: పొదిలి–దర్శి రోడ్డులోని మంజునాథ కళ్యాణ మండపంలో బుధవారం పొదుపు సంఘాల మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీతోపాటు వలంటీర్లకు వందనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్కే గౌసియాబేగం, వైఎస్సార్ కేపీ ఏపీఎం మాణిక్యరావు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు వైఎస్సార్ ఆసరా పథకం నాలుగో విడత కింద 1,065 డ్వాక్రా గ్రూపులకు చెందిన 10,573 మంది సభ్యులకు రూ.8.2 కోట్ల చెక్కు పంపిణీ, మధ్యాహ్నం 12 గంటలకు 350 మంది వలంటీర్లకు సేవా వజ్ర, సేవా మిత్ర, సేవారత్న పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు వివరించారు. ఈ రెండు కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ మార్కాపురం ఇన్చార్జి, ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు పాల్గొంటున్నట్లు తెలిపారు. అధికారులు, డ్వాక్రా గ్రూప్రు మహిళలు, వలంటీర్లు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### పారిశుధ్యం మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ



పనులను పర్యవేక్షిస్తున్న కమిషనర్ చంద్రశేఖరరెడ్డి

పొదిలి: నగర పంచాయతీ పరిధిలో పారిశుధ్యం మెరుగుపరచడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు కమిషనర్ చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీకి నాలుగు వైపులా ఉన్న చెత్త, పిచ్చిచెట్లను తొలగించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగర పంచాయతీ పరిధిలోని ప్రజలు మౌలిక వసతులపై ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా లేదా ఫోన్‌లో సంప్రదించాలని కోరారు. పనుల పర్యవేక్షణలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు, సుబ్బారావు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### మార్కాపురం మున్సిపల్ కమిషనర్‌గా కిరణ్

మార్కాపురం టౌన్: మార్కాపురం మున్సిపల్ కమిషనర్‌గా ఇ.కిరణ్‌ను నియమిస్తూ పట్టణ ప్రణాళిక విభాగం స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీల కమిషనర్లను బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో తిరుపతి ఆడిట్ కార్యాలయంలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న కిరణ్‌ను మార్కాపురం మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్రను ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ చేశారు.

# పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం

పొదిలి రూరల్: పేదలకు పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వం లక్ష్యమని ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ నోడల్ అధికారి, డీవైఎంహెచ్ఓ మాధవీలత పేర్కొన్నారు. పొదిలి మండలంలోని సూదనగుంట సచివాలయంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష–2 వైద్య శిబిరాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్న గొప్ప సంకల్పంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు తీసుకొచ్చిందన్నారు. శిబిరంలో 410 మందికి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం డీవైఎంహెచ్ఓను వైద్యులు, సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్లు సుగుణకుమార్, శరత్, ఆనందబాబు, రేఖాదేవి, హెల్త్ సూపర్‌వైజర్ లేళ్ల శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పద్మ, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.



డీవైఎంహెచ్ఓను సన్మానిస్తున్న సిబ్బంది

**కంభంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం**

కంభం: జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాల ద్వారా పేదప్రజలకు మెరుగైన వైద్య సేవలందుతున్నాయని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. స్థానిక కంభం–4 సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్ వలి, సర్పంచ్ పల్నాటి బోదయ్య, ఉపసర్పంచి సయ్యద్ ఖాసిం, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, కార్యదర్శులు బ్రహ్మయ్య, క్రిష్ణమోహన్ రెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కంభం: వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

**ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి**

పుల్లలచెరువు: మండలంలోని చాపలమడుగు గ్రామంలో మార్చి 1న ఆరోగ్య సురక్ష శిబిరం ఫేజ్–2 కార్యక్రమంలో నిర్వహిస్తామని ఎంపీడీఓ విలియమ్స్ తెలిపారు. మంగళవారం ఆయన ప్రకటనలో తెలియజేస్తూ ఆరోగ్య సురక్ష శిబిరం–2 ను చాపలమడుగులో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి నిష్ణాతులైన డాక్టర్ల బృందం పాల్గొంటారని, సచివాలయ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### దాతృత్వం చాటుకున్న తాటిపర్తి చంద్రశేఖర్



గోవింద్‌రాజులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్న చంద్రశేఖర్ .

పుల్లలచెరువు: మండలంలోని ఐటీవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త నూగుతోటి గోవింద్ రాజులు రోడ్డు ప్రమాదం గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. సోమవారం గోవింద్‌రాజును పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని రూ. 10 వేలను ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులు చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ బీవీ, సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ సామ్యూల్, సూర్యానాయక్, చరణ్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సెందిరెడ్డి పాల్గొన్నారు.

### పోలేరమ్మ దేవాలయంలో చోరీ

కొమరోలు: మండలంలోని గోనపల్లె సమీపంలో వెలసిన పోలేరమ్మ దేవాలయంలో చోరీ జరిగింది. సోమవారం అర్ధరాత్రి తరువాత గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోకి ప్రవేశించి ఆలయం గేటుకు ఉన్న తాళాలు పగులగొట్టి ఆలయంలో ఉన్న హుండీని ఆలయ వెనుక భాగానికి తీసుకుని వెళ్ళి గడ్డపారతో బద్దలు కొట్టి హుండీలో ఉన్న నగదును దోచుకెళ్ళారు. మంగళవారం తెల్లవారు జామున ఆలయాన్ని పరిశీలించేందుకు వచ్చిన ఆలయ నిర్వాహకులు ఆలయంలో చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. గతంలో కూడా రెండు సార్లు ఆలయంలో దొంగతనం జరిగినట్లుగా ఆలయ నిర్వాహకులు తెలిపారు. కొమరోలు ఎస్సై కోటేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకుని కేసునమోద చేసి దర్యాప్తు చేపట్టారు.

### నేడు వలంటీర్లకు వందనం

కొమరోలు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బుధవారం వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా ఎంపీడీఓ నరసింహారావు తెలిపారు. కార్యక్రమానికి మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కేపీ నాగార్జునరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మండలంలో 219 మంది వలంటీర్లకు సేవామిత్ర, 5 మందికి సేవారత్న, ఒకరికి సేవా వజ్ర బిరుదులతో ఎమ్మెల్యే సత్కరిస్తారని, మెడల్స్ సర్టిఫికెట్లు అందిస్తారని తెలిపారు.

### యుద్ధప్రాతిపదికన రెండు డీప్ బోర్లు ఏర్పాటు



తర్లుపాడులో బోరుకు పైపులు అమర్చుతూ..

తర్లుపాడు: రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రం తర్లుపాడులో రెండు నూతన బోర్లు ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ పి.వరాలు తెలిపారు. తర్లుపాడులో నీటి లభ్యత లేకపోవడంతో సోమవారం రాత్రి నాయుడుపల్లి సమీపంలో బోరు వేయగా సుమారు రెండున్నర ఇంచుల నీరు లభ్యమైనట్లు తెలిపారు. 1.5 కిలోమీటర్ల మేర పైపులైన్లు వేసి తర్లుపాడులోని రజక కాలనీకి నీటిని అందిస్తామని పేర్కొన్నారు. గ్రామంలో నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంగళవారం రాత్రి మరో బోరును వేయనున్నట్లు తెలిపారు. సహకరించిన ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. వర్షాభావ ప్రభావంతో భూగర్భజలాలు అడుగంటాయని గ్రామంలో సుమారు 20 బోర్ల నుంచి నీరు సరఫరా చేస్తున్నామని వివరించారు.

### జాబ్ మేళాలో డిగ్రీ విద్యార్థుల ఎంపిక

యర్రగొండపాలెం: ఒంగోలులోని డీఎస్ ప్రభుత్వ మహిళా కళాశాలలో మంగళవారం జరిగిన జాబ్ మేళాలో స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలకు చెందిన 13 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ జి.శ్రీధర్ నాయుడు తెలిపారు. గ్రీన్‌టెక్ కంపెనీకి ఆర్.చైతన్య శివప్రసాద్, బి.నాగేంద్ర బాబు, డి.రవికిరణ్, ఎం.నాగరాజు, పేటీఎం, డీమార్ట్‌కు జి.నాగరాజు, టెలికాలింగ్‌కు ఎం.పెద్ద యాకోబు, జోయలుకాస్‌కు బి.నాగేశ్వరరావు, ముత్తుట్ ఫైనాన్స్‌కు శివనాగరాజు, బయ్యన్న, డీమార్ట్‌కు ఎన్. నవీన్, బ్యాంక్ జోన్‌కు మరియబాబు, రిలియన్స్ ట్రెండ్స్‌కు వీరాంజనేయులు, ఎం.నరేష్‌లు ఎంపికయినట్లు తెలిపారు.

### చట్టాలను అమలు చేయండి



సమీక్ష నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా

మార్కాపురం టౌన్: చట్టాలను అధికారులు పటిష్టంగా అమలు చేయాలని సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఇందులో ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధకచట్టం, పౌరహక్కుల రక్షణ చట్టం అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరుల హక్కులకు రక్షణ కల్పించాలని ఎస్సీ, ఎస్టీ చట్టాలను పక్కాగా అమలు చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, ఎంపీడీఓ చందన, ఏఎస్‌డబ్ల్యూఓ అరుణ, డీఎల్‌పీఓ నాగేశ్వరరావు, పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్, డాక్టర్ విజయ చందర్, ఐసీడీఎస్ అధికారి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

### డీఎస్పీని కలిసిన ఎస్సీఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు





డీఎస్పీని సన్మానిస్తున్న గురవయ్య తదితరులు

మార్కాపురం: మార్కాపురం డీఎస్పీ ఎం.బాల సుందరరావును డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బూదాల గురవయ్య, ఆదిమూలపు అనీల్‌రాజా, శ్యామ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి సన్మానించారు. డివిజన్‌లో ఎస్సీ ఎస్టీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డీఎస్పీని కోరారు.

### రేపటి నుంచి నిర్మమహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

పొదిలి రూరల్: దక్షిణకాశీగా పేరొందిన స్థానిక పార్వతీదేవి సమేత నిర్మమహేశ్వర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ 29 నుంచి మార్చి 13వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఈఓ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం రాత్రి 8.30 గంటలకు అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, రోజూ వాహన సేవలు ఉంటాయని పేర్కొన్నారు. 7వ తేదీ రాత్రి 12 గంటలకు కళ్యాణం, 9వ తేదీ ఉదయం 11.30 గంటలకు రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

### క్షతగాత్రులకు పరామర్శ



క్షతగాత్రులను పరామర్శిస్తున్న శ్రీనివాస రెడ్డి

పుల్లలచెరువు: మండలంలోని మర్రివేములలో సోమవారం సాయంత్రం మిరప కాయల కోతలకు వెళ్లి వస్తుండగా ట్రాక్టర్ ట్రాలీ వరగడంతో దానిలో ఉన్న కూలీలు దాని నుంచి దూకారు. కొందరికి కాళ్లు పట్టుకోవడం, కొందరికి గాయాలు కావడంతో దగ్గరలోని వినుగొండ వైద్యశాలలో చేర్చారు. విషయం తెలుసుకున్న మండల పార్టీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి, ఎంపీపీ కందులు వెంకటయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రమణారెడ్డి, రోసిరెడ్డి వైద్యశాలకు వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి డాక్టర్ కలిసి అన్ని విషయాలు మాట్లాడారు. ట్రాక్టర్ తిరగబడి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేదని బాధితులు వాపోయారు.

### పల్స్ పోలియోపై అవగాహన కల్పించాలి

గిద్దలూరు రూరల్: పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అర్బన్ మెడికల్ ఆఫీసర్ షరీఫ్ అన్నారు. పట్టణంలోని నంద్యాల రోడ్డులో గల పీహెచ్‌సీలో మంగళవారం వైద్య ఆరోగ్య సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మార్చి 3న నిర్వహించబోయే పల్స్ పోలియోపై అంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు కె.ఎస్.పల్లె వైద్యాధికారి శ్రీధర్‌రెడ్డి, సూపర్‌వైజర్ సుధారాణి, సీడీపీఓ జ్యోతి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### పరీక్షల సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసేయాలి

పొదిలి: ఇంటర్‌మీడియట్, పదో తరగతి పరీక్షల దృష్ట్యా జిరాక్స్ సెంటర్ల యజయానులతో మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ మల్లికార్జున రావు, ఎస్సై కోటయ్య సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. మార్చి ఒకటో తేదీ నుంచి ఇంటర్, ఆ తర్వాత టెన్త్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా జిరాక్స్ సెంటర్ల యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఉంటే జిరాక్స్ సెంటర్‌ను అసలు తెరవకూడదన్నారు. మైక్రో జిరాక్స్, క్వశ్చన్ పేపర్ జిరాక్స్ కోసం ఎవరైనా వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### 16న జాతీయ లోక్ అదాలత్

గిద్దలూరు రూరల్: జాతీయ లోక్ అదాలత్ మార్చి 9న కాకుండా మార్చి 16వ తేదీకి వాయిదా వేసినట్లు గిద్దలూరు అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరిసారాదానమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 8న మహాశివరాత్రి పండగను దృష్టిలో ఉంచుకుని వాయిదా వేసినట్లు చెప్పారు.

### మంత్రులతో ఏపీఐఐసీ చైర్మన్ జంకె భేటీ



మంత్రులతో మాట్లాడుతున్న జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: ఏపీఐఐసీ కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబును ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పారిశ్రామిక అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వారితో చర్చించారు.

## సర్వాంగ సుందరంగా శ్రీశైల ముఖద్వారం



విద్యుత్ దీపాలతో ఆకర్షణగా ఉన్న శ్రీశైల ముఖ ద్వారం ఆర్చి

పెద్దదోర్నాల: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్మించిన ముఖద్వారం పర్వదినానికి ముందుగానే సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. రంగు రంగుల విద్యుత్ దీపాలతో పాటు, ముఖద్వారానికి నూతనంగా వేసిన రంగులతో నిత్యం శ్రీశైలం వెళ్లే యాత్రికులను అలరిస్తోంది. మార్చి 1 నుంచి 11వ తేదీ వరకు శ్రీశైల పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. మండల కేంద్రంలో నిర్మించిన శివసదనం అతిథి గృహాన్ని అలంకరించారు. తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటును అధికారులు చేపట్టారు.

## కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



మాట్లాడుతున్న మాజీ సర్పంచ్

దొనకొండ: త్వరలో జరగబోతున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి తెలిపారు. గంగదేవిపల్లిలో గ్రామ మాజీ సర్పంచ్ కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ఆత్మీయ సమ్మేళనం సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ బూచేపల్లి శివప్రసాదరెడ్డి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని, ముఖ్యమంత్రి జగనన్న శివప్రసాదరెడ్డి కుటుంబంపై అభిమానంతో శివన్నకు దర్శి ఎమ్మెల్యే అభ్యర్థిగా కేటాయించారని వివరించారు. మనమందరం జగనన్న సైనికులమని, అందరం కలిసి మెలిసి 2024 ఎన్నికల్లో శివప్రసాదరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. మార్చి 3వ తేదీ సిద్ధం సభం అద్దంకి నియోజకవర్గం మేదరమెట్లలో జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో నిర్మాణం తొలగించాలి



అక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్ దాస్

పెద్దారవీడు: మండల పరిధిలో కంభంపాడు సచివాలయం పరిధిలో ఓబులక్కపల్లి గ్రామం సమీపంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు. సర్వే నంబర్ 37–4లో ఎ 1.48 సెంట్ల ప్రభుత్వ భూమిలో రేకుల షేడ్ నిర్మాణం చేపట్టారు. దాదాపు రూ. 5 కోట్ల వరకు భూమి విలువ ఉంటుందని, ఆక్రమణ తొలగించి, ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు ఈ నెల 12న ఒంగోలులో కలెక్టర్‌కు స్పందన కార్యక్రమంలో అర్జీ ఇచ్చారు. దీంతో కలెక్టర్ నుంచి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని పరిశీలించాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి అర్జీ వచ్చింది. దీంతో స్పందించిన తహసీల్దార్ కె. దాస్ మంగళవారం ఆక్రమణకు గురై నిర్మాణం చేపట్టిన భూమిని పరిశీలించారు. స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వెంటనే రేకుల షెడ్ తొలగించాలని అక్రమణదారులను ఆదేశించామని తెలిపారు. మీ దగ్గర భూమికి సంబంధించిన ఆధారాలు ఏమైనా ఉంటే రెండు రోజుల్లో కార్యాలయానికి వచ్చి చూపించాలని ఆక్రమించిన వారికి చెప్పామన్నారు. ఆధారాలు చూపించని పక్షంలో రేకుల షెడ్డును తొలగించి ప్రభుత్వ భూమిగా స్థలంలో నోటీసు బోర్డును ఏర్పాటు చేస్తామని తహసీల్దార్ తెలిపారు.

## అభ్యంతరాలు తెలియజేయండి



మాట్లాడుతున్న లోకేశ్వరరావు

దర్శి: ఈసీఐ నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌లో పోలింగ్ కేంద్రాల మార్పులలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎంవీ లోకేశ్వరరావు అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా లోకేశ్వరరావు మాట్లాడుతూ హోం ఓటర్‌లను గుర్తించి వారికి బ్యాలెట్ పేపర్‌ను కేటాయిస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోనే లొకేషన్ వివరాలకు బూత్‌లెవల్ అధికారులను సంప్రదించాలని కోరారు. తహసీల్దార్ సుజాత, ఐదు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులు పాటించాలి



మాట్లాడుతున్న జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి

పెద్దారవీడు: పంటల సాగులో రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు తప్పనిసరిగా పాటించాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారులు శైలజ, వీవీ శేషమ్మ పేర్కొన్నారు. పెద్దారవీడు, దేవరాజుగట్టు రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయాధికారి బుజ్జీబాయి అధ్యక్షతన రైతు ఉత్పత్తిదారుల సంఘాల రైతులకు సాగు చేసే పంటలపై శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వీఏఏలు ఆదిలక్ష్మి, చిన్న, రైతులు పాల్గొన్నారు.

### జనరల్ సెక్రటరీగా సత్యనారాయణ



నియామక పత్రాన్ని అందుకుంటున్న మర్రి సత్యనారాయణ

దర్శి: వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జనరల్ సెక్రటరీగా మర్రి సత్యనారాయణ యాదవ్‌ను కేంద్ర పార్టీ కార్యాలయం నియమించింది. ఈ మేరకు నియామక పత్రాన్ని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం అందుకున్నారు. మర్రి సత్యనారాయణ కొర్లమడుగు సర్పంచ్ కొనసాగుతున్నారు. శివప్రసాద్‌రెడ్డిని దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన పదవికి తగు న్యాయం చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, గ్రీనరీ అండ్‌బ్యూటిఫికేషన్ డైరెక్టర్‌కుమ్మితఅంజిరెడ్డి ,ఇతరనాయకులుపాల్గొన్నారు.

### రహదారి ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

కొమరోలు: రహదారి ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈసంఘటన మండలంలోని దద్దవాడ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. బేస్తవారపేట మండలం పూసలపాడు గ్రామానికి చెందిన ఎం.శ్రీనివాసులు, ఎ.శివారెడ్డి ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం గిద్దలూరుకు వెలుతుండగా మార్కాపురం వైపుగా వెళుతున్న కారు దద్దవాడ సమీపంలో అదుపు తప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది.

### వైభవంగా రామాలయ బ్రహ్మోత్సవాలు

పొదిలి: స్థానిక ఓబులశెట్టి వారి వీధిలో కోదండరామ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. అన్నసంతర్పణ దాత వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు మంగళవారం ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆలయానికి రూ.10 వేల విరాళం ఇచ్చారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు ఎస్.నాగేశ్వరరావు చేతులమీదుగా పట్టు వస్త్రాలు అందజేశారు.

### పొదుపు సంఘాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలి

మార్కాపురం రూరల్: గ్రామ స్వయం సహాయక సంఘాల రుణాల రికవరీ నూరుశాతం చేయాలని వైఎస్సార్ కేపీ ఏపీఎం రమేష్‌బాబు సూచించారు. మంగళవారం పట్టణంలోని ఎస్సీ, బీసీ కాలనీలోని డ్వాక్రా బజారులో మండల సమాఖ్య కమిటీ, గ్రామ సమాఖ్య కమిటీ సభ్యులు, వీఓఏలతో మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. స్త్రీనిధి, ఉన్నతి రుణాలను రికవరీ చేసి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ప్రభుత్వాలు నిర్వహించే సర్వే యాప్‌లో సభ్యుల పూర్తి వివరాలు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమలో మండల సమాఖ్య సభ్యులు, ఎల్‌సీ నాగభూషణం, సీసీలు మనోకుమారి, స్వామి, అకౌంటెంట్ నాగమణి పాల్గొన్నారు.

### హనుమంత వాహనంపై వేణుగోపాలస్వామి

తర్లుపాడు: బ్రహ్మోత్సవాల్లో భాగంగా రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామి మంగళవారం హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.